



విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

దేవరకద్రలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జడ్చర్లలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


# అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల కోసం అహర్నిషలు పాటుపడిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కులమతాలకతీతంగా సమాన హక్కులు కల్పించిన గొప్ప మేధావి అని కొనియాడారు. మక్తల్‌లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించగా, మహబూబ్‌నగర్‌లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు నర్సింహులు, గంజి వెంకన్న, గణేశ్, కౌన్సిలర్ శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, నవకాంత్, రమేశ్‌నాయక్, వరద భాస్కర్, కిషన్‌పవర్, ఇమ్రాన్, రమేశ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ డిసెంబర్ 6



మహబూబ్‌నగర్ అర్బన్ : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



మక్తల్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మిడ్జిల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



అడ్డాకులలో నివాళులర్పిస్తున్న అధికారులు



మరికల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పాలమూరు యూనివర్సిటీలో..



భూత్పూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



మహ్మదాబాద్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

జడ్చర్ల, డిసెంబర్ 6 : మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులకు నిరసనగా శుక్రవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమానికి పార్టీ పిలుపునిచ్చింది. జడ్చర్ల మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెళ్తారనే అనుమానంతో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో నాయకులు యాదయ్య, నాగిరెడ్డి, ఇంతియాజ్‌ఖాన్, శంకర్‌నాయక్, తదితరులు ఉన్నారు.

**అడ్డాకులలో..**

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 6 : బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం అడ్డాకుల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచీకత్తుతో విడుదల చేశారు. నిర్బంధాలతో బీఆర్ఎస్ నాయకులను కట్టడి చేయలేరన్నారు. అరెస్టు చేసిన వారిలో మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, మహేశ్‌యాదవ్, డేవిడ్, బాలరాజు, వెంకటేశ్, చంద్రకాంత్ తదతరులు ఉన్నారు.



అడ్డాకుల పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

## జడ్చర్ల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



పెద్ద ఆదిరాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి

జడ్చర్ల, డిసెంబర్ 6 : జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జడ్చర్ల మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎక్వాయిపల్లిలో రూ.26.70లక్షలు,పెద్ద ఆదిరాలలో రూ.62.30లక్షలతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. చిన్న ఆదిరాలలో రూ.2కోట్ల40లక్షలతో, నెక్కొండలో రూ.70లక్షలతో, గుట్టకాడిపల్లికి వెళ్లే రోడ్డుకు రూ.96లక్షలతో, బోయలకుంట క్రాస్‌రోడ్డులో రూ.కోటీ 20లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆలూరులో రూ.12లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని 6వ వార్డులో రూ.4లక్షలతో, 27వ వార్డులో రూ.96లక్షలతో డ్రెయినేజీ పనులను ప్రారంభించారు. శిఖర్‌గాన్‌పల్లిలో రూ.20లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, మర్రిచెట్టు తండాలో రూ.80 లక్షలతో బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో 80 శాతం రోడ్లను పూర్తిచేస్తానని తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూస్, స్కూల్‌బ్యాగు, వాటర్ బాటిల్ ఉచితంగా అందిస్తానన్నారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, గాంగ్యానాయక్, రవిశంకర్, ప్రవీణ్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, నిత్యానందం, ఖాజా తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్సీ కార్యాలయం వద్ద నిరసన



జడ్చర్లలోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఒప్పంద ఉద్యోగులు

జడ్చర్ల, డిసెంబర్ 6 : విద్యాశాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, ఎంటీఎస్ సాధన కోసం శుక్రవారం జడ్చర్లలోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వీరికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం, టీజీయూఎస్, టీపీయూఎస్, తెలంగాణ ఫిజికల్ డైరక్టర్లు, పీఈటీ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో మంజులాదేవి, శ్రీనివాస్, రామస్వామి, సునీత, అశోక్, నిర్మల, ప్రభావతమ్మ, లావణ్య తదితరులు ఉన్నారు.

**సమ్మె నోటీసులిచ్చిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు**

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 6 : రెగ్యులరైజ్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్ఎస్ఏ ఉద్యోగులు శుక్రవారం ఎంఈవోలకు సమ్మె నోటీసులు అందజేశారు. అడ్డాకుల మండలంలోని ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు, మూసాపేట మండలంలోని ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో నల్లబాడ్జీలు ధరించి ఆయా ఎమ్మార్సీల ఎదుట నిరసన తెలిపారు. అనంతరం అడ్డాకుల ఎంఈవో కురుమూర్తి, మూసాపేట ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డికి సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో శివశంకర్, చెన్నయ్య, మంజుల, భాస్కరాచారి, శివపార్వతి తదతరులు పాల్గొన్నారు.



సమ్మె నోటీసును అందజేస్తున్న ఉద్యోగులు

## నవాబ్‌పేట మార్కెట్‌కు భారీగా ధాన్యం

నవాబ్‌పేట, నవంబర్ 6 : నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం భారీగా ఆర్ఎన్ఆర్ ధాన్యం వచ్చింది. ఒక్కరోజే మార్కెట్ యార్డుకు 38,641 బస్తాల ధాన్యం వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. క్వింటాకు గరిష్టంగా రూ.2,822, కనిష్టంగా రూ.2,112 ధర వచ్చినట్లు వివరించారు. హంస దొడ్డురకానికి గరిష్టంగా రూ.2,244 ధర పలికినట్లు పేర్కొన్నారు.

**రూ.11,379లు పలికిన కందులు**

నారాయణపేటటౌన్, డిసెంబర్ 6 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం 514 క్వింటాళ్ల ఎర్రకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.11,379, కనిష్ఠంగా రూ.9,258 ధర పలికింది. అదేవిధంగా 210 క్వింటాల్ల తెల్లకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.11,409 కనిష్ఠంగా 10,326 ధర పలికినట్లు యార్డు సూపర్‌వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.272 of 2024**
**Between**
SHIRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... **Disputant**
And
Babhiya Nayak and others ... **Opponents**
To
**NOTICE**
1. Babhiya Nayak, S/o Sangaiah Nayak, aged 39 years, Occ: Lauber Contractor, R/o H.No.13-71, Appai pally (V), Kosgi (M), Narayanapet (D) ...*Opponents 1 to 5*
Claim for Recovery of Rs. 7,79,550/- (Rupees Seven Lakhs seventy nine thousand five hundred fifty only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **28-12-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY Advocate**
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

## రాష్ట్రస్థాయి టోర్నీకి ఎంపిక

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 6 : రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్‌షిప్ టోర్నీకి జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 8వ తేదీన హైదరాబాద్ యూసుఫ్‌గూడ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొంటున్నట్లు కరాటే అకాడమీ అధ్యక్షుడు జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మాగాంధీ రోడ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత అభినందించారు.

## రాష్ట్ర స్థాయి కవితా పోటీల్లో ప్రతిభ



విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దేవరకద్ర, డిసెంబర్ 6 : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మౌనిక రాష్ట్ర కవిత పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు హెచ్ఎం నాగేంద్రమ్మ, తెలుగు భాషోపాధ్యాయురాలు జమున తెలిపారు. వసుందర విజ్ఞాన వికాస మండలి, సామాజిక యువ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్తారెడ్డి స్మారక కవితా పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినికి శుక్రవారం ఉపాధ్యాయులు మెమోంటో అందజేసి సన్మానించారు.

## పోటీలకు ఏర్పాట్లు చేయాలి

జడ్చర్ల, డిసెంబర్ 6 : ఈనెల 10, 11వ తేదీల్లో నిర్వహించనున్న సీఎం కప్ టోర్నీకి తగిన ఏర్పాట్లు చేయాలని జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జడ్చర్ల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంఈవో మంజులాదేవి, ఎంపీడీవో విజయకుమార్, ఎస్సై చంద్రమోహన్ పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యాలను వెలికితీయాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పాఠశాల నిర్వాహకులు

మహ్మదాబాద్, డిసెంబర్ 6 : విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలని న్యూ బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ చెన్నారెడ్డి, ప్రిన్సిపాల్ దేవేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో న్యూ బ్రిలియంట్ స్కూల్‌లో క్రీడా ఉత్సవాలు నిర్వహించారు. నర్సరీ నుంచి 7వ తరగతి విద్యార్థులు కబడ్డీ, ఖోఖో పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనగా, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హన్మంతురెడ్డి, కృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కావేరి, సంజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, డిసెంబర్ 6 : ఈనెల 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నారాయణపేట, కోస్గి కోర్టుల్లో లోక్ అదాలత్ నిర్వహించారు. జాతీయలోక్ అదాలత్ ద్వారా తమ కేసులను సత్వరమే పరిష్కరించుకొని న్యాయం పొందవచ్చన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- కలెక్టర్ విజయేందిరబోయి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 6 : జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు మండల స్థాయిలో పోలీసు, రెవెన్యూ శాఖలతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ టీంలు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ స్థాయిలో డీఎస్పీ, ఆర్డీవో, జిల్లా రవాణా అధికారి సమన్వయంతో నిఘా ఉంచి చర్యలు చేపట్టాలని తెలిపారు. గనుల శాఖ, రెవెన్యూ, ఇరిగేషన్, భూగర్భ జలవనరుల శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి జిల్లాలో 16 ఇసుక రీచ్‌లు గుర్తించినట్లు గనులు, భూగర్భశాఖ అధికారి సంజయ్‌కుమార్ తెలిపారు. 12 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక లభ్యత ఉందని కలెక్టర్‌కు నివేదించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో గుర్తించిన ఇసుక రీచ్‌లను దశల వారీగా పునరుద్ధరించి స్థానిక అవసరాలు, ప్రభుత్వ పనులకు మన ఇసుక వాహనం ద్వారా ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అక్రమంగా రవాణా చేసే వాహనాలను పెనాల్టీ విధించాలని, ఇసుకను వేలం నిర్వహించి విక్రయించాలన్నారు. అనుమతి లేకుండా క్వారీ నడుపుతున్న స్టోన్ క్రషర్‌లకు విద్యుత్తు సరఫరా నిలిపివేయాలని ఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో నవీన్, భూగర్భ జలవనరుల శాఖ డీడీ రమాదేవి, ఇరిగేషన్ అధికారి వెంకటయ్య, విద్యుత్‌శాఖ ఏడీ చంద్రశేఖర్, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ కోసం డ్రోన్ సర్వే



డ్రోన్ సర్వేను ప్రారంభిస్తున్న అధికారులు

జడ్చర్ల, డిసెంబర్ 6 : జడ్చర్ల మున్సిపాలిటీని సర్వే చేయడంలో భాగంగా శుక్రవారం డ్రోన్ ఫ్లై సర్వేను ప్రారంభించారు. అమృత్ 2.0 స్కీం ఆఫ్ ఇండియా వారిచే మాస్టర్‌ప్లాన్ రూపకల్పన కోసం డ్రోన్‌తో సర్వే చేస్తున్నారు. దీంతో జడ్చర్ల మున్సిపాలిటీ రూపురేఖలు మారిపోనున్నాయి. మున్సిపాలిటీ పరిధి ఎంతవరకు ఉందనే దానిపై ఇదివరకే పాయింట్లను ఏర్పాటు చేశారు. ఆ పాయింట్లను బట్టి డ్రోన్ సర్వే చేస్తున్నారు. అందులో ఖాలీస్థలాలు, చెరువులు, కుంటలు, పార్కులు ఎక్కడెక్కడ ఉన్నాయనేది డ్రోన్ ద్వారా తెలుసుకొని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్‌గౌడ్, శశికిరణ్, లత, చైతన్య, రాజు, సాయిరాం, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యం తగదు

మరికల్, డిసెంబర్ 6 : ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని కుల ఆసమనతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చక్రవర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాల, మాదిగల మధ్య ప్రభుత్వం చిచ్చుపెడుతుందన్నారు. మాల, మాదిగలకు ఎస్సీ వర్గీకరణ ద్వారానే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేఏఎన్‌పీఎస్ నాయకులు లక్ష్మయ్య, నర్సింహ, రామచంద్రయ్య పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 6 : రక్తదానం మహాదానమని పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హెచ్‌డీఎఫ్‌సీ మెయిన్ బ్రాంచ్‌లో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు.

## రైతులకు పవర్ స్ప్రేయర్ల పంపిణీ



స్ప్రేయర్లను పంపిణీ చేస్తున్న బీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్

పాలమూరు, డిసెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో శుక్రవారం భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా రైతులకు ఉచితంగా పవర్ స్ప్రేయర్ పంప్‌లను పంపిణీ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ హాజరై మాట్లాడుతూ సమగ్ర గ్రామ వికాస్ ప్రాజెక్టులో భాగంగా 10మంది రైతులకు ఉచితంగా 10పవర్ స్ప్రేయర్లను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో సలహాదారులు పాండురంగం, వీరప్రతాప్, ప్రాంతీయ ఎన్విరాన్‌మెంట్ కన్వీనర్ కల్పన్, భూషన్ పాండే, రమేశ్‌చందర్, ప్రసాద్, చంద్రుడు, వెంకటేశ్వరగుప్త, యతిరాజాచారి తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు మెరుగుపర్చుకోవాలి

- డీఈవో ప్రవీణ్‌కుమార్

భూత్పూర్, డిసెంబర్ 6 : ఉపాధ్యాయులు పనితీరును మెరుగుపర్చుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీహెచ్ఎం ఆనందమ్మను మధ్యాహ్న భోజన మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా, ఆమె మెనూ చెప్పకపోవడం, విద్యార్థుల సంఖ్య తెలుపకపోవడంతో డీఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణపై కనీస అవగాహన లేకుంటే ఎలాగని ప్రశ్నించారు. ఇకపై పనితీరు మెరుగుపర్చుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎంవో దుంకుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



భూత్పూర్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో ప్రవీణ్‌కుమార్

## విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- డీఎంహెచ్‌వో కృష్ణ



వైద్యులతో మాట్లాడుత్ను డీఎంహెచ్‌వో కృష్ణ

భూత్పూర్, డిసెంబర్ 6 : విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని, రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌వో కృష్ణ ఆదేశించారు. భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రసూతి వివరాలకు సంబంధించి వివరాలు లేకపోవడంతో దవాఖాన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరును మెరుగు పరుచుకోవాలని సూచించారు. అనంతరం జీప్సీ వసతిగృహాన్ని పరిశీలించారు. పరిసరాలు సరిగా లేకపోవడంతో వెంటనే తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రబ్బు, సీహెచ్‌వో అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మిడ్జిల్, డిసెంబర్ 6 : ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని శుక్రవారం మండలంలోని కేజీబీవీలో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనం పెంచాలని, ఉచిత వైద్యం, హెల్త్‌కార్డులు జారీ చేయాలన్నారు.



నిరసన తెలుపుతున్న కేజీబీవీ ఉద్యోగులు